# 1

# దేవునినుండి పరిష్కారము అవసరమైయున్న ఓ సంఘము

## (1 కొరింథీయులకు 1:1-17)

మనము కొరింథీయులకు వ్రాసిన మొదటి పత్రిక చదువునప్పుడు, నేడున్న సంఘమునకు, కొరింథీలో అప్పుడున్న సంఘమునకు మధ్య ఏదైనా సాదృశ్యములను చూడగలమా? “నేను ఆరాధించుచున్న సంఘమునకును కొరింథీలో ఉన్న సంఘమునకును పోలిక లేదని మనము మొదట్లో చెప్పవచ్చు! వారికైతే అన్ని సమస్యలే కానీ నేను ఒక ఆశ్చర్యకరమైన సంఘములో భాగాన్ని అని చెప్పవచ్చు!”

వాస్తవానికి కొరింథీలో ఉన్న సంఘము నిజముగా సమస్యలను కలిగియున్నది. విభేదములు సంఘమును రెండుగా చీల్చినవి. బహిరంగ వ్యభిచారమును ఆ సంఘము సహించింది. మరియు సంఘ సభ్యులు ఒకరిపై ఒకరు విరోధముగా న్యాయ స్థానమును ఎక్కుచున్నారు. ఈ క్రైస్తవులు వివాహమును గూర్చిన విషయమునందు విభేదాలను కలిగియున్నారు. విగ్రహములకు అర్పించిన దానిని తినుటను గూర్చి వారు విభేదాలను కలగియుండిరి. వారి యొక్క ఆత్మీయ అద్భుత వరాలను వినియోగించుటలో వారికి ఇబ్బందులు కలవు, మరియు కొంతమంది పునరుత్థానమును గూర్చిన అబద్ధబోధను అంగీకరించియున్నారు.

ఏది ఏమైనప్పటికి వాస్తవానికి, కొరింథీలో ఉన్న సంఘము నేడున్న ఏ సంఘముకంటే భిన్నమైనది కాదు. నేడున్న సంఘముల మధ్య విభేదాలు ఉన్నవా? సహోదరులు ఒకరి పై ఒకరు విరోధముగా న్యాయ స్థానమునుకు వెళ్ళుతున్నారా? సహోదరులు అవినీతిలో నేడు ఎవరైనా నివసించుచున్నారా? వివాదాన్ని గూర్చిన ప్రశ్నలబట్టి, సహోదరులు ఎవరైనా విభేదించుచున్నారా? కొన్ని సిద్ధాంతములు లేదా ఆచారాలనుబట్టి సమస్యలు తలెత్తుతున్నాయా? సంఘములో కొందరు అబద్ధబోధలను బోధించుచున్నారా? లేదా విశ్వసించుచున్నారా? పై ప్రశ్నలన్నింటికి ఆశ్చర్యకరమైన రూపంలో నిశ్చయమైన సమాధానాలు కలవు, – మనము బలమైన, విశ్వాసపూరితమైన స్థానిక సంఘములని భావించు వాటియందు కూడ.

కొరింథీలో ఉన్న సంఘము యొక్క సమస్యలు పరిష్కరించడానికి పౌలు వారికి దేవుని సూచనలు అందించడానికి ఈ పత్రిక వ్రాసాడు. కొరింథీలో ఉన్న సంఘమునకు “దేవుడు యిచ్చిన ఈ సూచనలు శ్రమలలో ఉన్న సంఘమునకు దేవుని పరిష్కారముగా తలంచవచ్చు” అనగా కొరింథీలో ఉన్న సహోదరులకు పౌలు చెప్పినదేదైతే ఉన్నదో అది నేడు సమస్యతో కొట్టబడుతున్న ఏ సంఘమునకైనను చాలా అవసరమైయుండవచ్చు.

### సమస్య నిర్ణయం

పౌలు సంఘము యొక్క పరిస్థితిని గూర్చిన ఖచ్చితమైన సమస్య నిర్ణయంతో

ప్రారంభించాడు. ఏ విధముగానైతే ఒక వ్యక్తి తన రోగమునండి పూర్తిగా స్వస్థపరచబడాలంటే మొదటిగా ఆ వ్యక్తి యొక్క రోగము ఏమిటో నిర్ణయించాలి, అలాగే ఒక సంఘము యొక్క ఆత్మీయ స్థితి యొక్క ఖచ్చితమైన సమస్య నిర్ణయం చేయకపోతే సంఘములోని సమస్యలను పరిష్కరించలేము.

కొరింథీ సంఘము యొక్క ప్రాథమిక సమస్య నిర్ణయం ఆ సంఘము యొక్క ఆస్తుల యొక్క ఖచ్చితమైన అంచనా, అలాగే అప్పుల యొక్క చిట్టాను కూడ కలిగియుంది (1:7-17).

### సంపదను గుర్తించుట

సమస్యలను పరిష్కరించుకొంటూ సంఘమును అభివృద్ధి పొందుటకు సహాయపడువారు సంఘమునకు ఉన్న సంపదను అంచనా వేయుటతో ఆ పనిని ప్రారంభించాలి. సంఘం ఆశీర్వదింపబడలేనంతగా ఏ సంఘం సమస్యలలో మునిగిపోయివుండలేదు.

కొరింథీలో ఉన్న సంఘము బహుశ ఆశీర్వదించబడింది. పౌలు, ఆ సంఘము మూడు ఆశీర్వాదములను కలిగియుండినట్లు జ్ఞాపకము చేసాడు, అలాగే వారు కలిగియున్న ఇతర ఆశీర్వాదములను కూడ మనం గుర్తించవచ్చు.

*దేవునితో వారికి సంబంధము (1:2).* ప్రభువుతో ప్రత్యేక సంబంధం కలిగియున్నవారితో కొరింథీ సంఘం ఏర్పడియుంది. వారు ప్రత్యేకముగా పరిశుద్ధపరచబడినవారు, లేదా క్రీస్తు యేసునందు దేవుని పని కొరకు ప్రత్యేకపరచబడినవారు. ప్రభువు నామములో పిలువబడినవారందరితో కలిసి వారు పరిశుద్ధులుగా చేయబడ్డారు.[1] వారు దేవుని యొక్క సంఘము (1:2).

*ఆత్మీయ వరములు (1:4-7ఎ).* ఆ సంఘం దేవుడు బహుకరించిన ఆత్మ సంబంధమైన వరములను కలిగియుంది. ఈ పత్రికలో తరువాత (12-14 అధ్యాయాలు), పౌలు యొక్క వాదనుండి నిర్ణయించినట్లైయితే, ఈ వరములు పరిశుద్ధాత్ముని యొక్క అద్భుత వరములుగా ఆ నూతన సంఘమునకు మార్గదర్శకత్వము అందించుటకు వారికి దేవుని కృపను బట్టి ఇవ్వబడింది (1:4) ఆయన ఈ విధముగా అన్నాడు,

> క్రీస్తును గూర్చిన సాక్ష్యము మీలో స్థిరపరచబడినందున ఆయనయందు మీరు ప్రతి విషయములోను, అనగా సమస్త ఉపదేశములోను సమస్త జ్ఞానములోను ఐశ్వర్యవంతులైతిరి; గనుక ఏ కృపావరమునందును లోపములేక మీరు మన ప్రభువైన యేసు క్రీస్తు ప్రత్యక్షత కొరకు ఎదురుచూచున్నారు (1:5-7ఎ).

*హామి (1:7బి-9).* "అంతమువరకు" ప్రభువు క్రైస్తవులను కాపాడి స్థిరపరచును అనే హామిని సంఘము పొందియున్నది. ఇక్కడ "అంతమనగా," "యేసుక్రీస్తు బయల్పాటు" మరియు "యేసు క్రీస్తు దినము" (1:7బి, 8) - వేరొక మాటలో చెప్పాలంటే లోకము యొక్క అంతము మరియు యేసుక్రీస్తు యొక్క రెండవ రాకడ. వారికి ఎక్కడనుండి ఈ హామి లభించింది? "దేవుడు నమ్మదగినవాడు" (1:9) అనే వాస్తవమునుండి లభించింది!

ఈ ప్రయోజనాలు అన్ని కలసి కొరింథీలో ఉన్న సంఘము అద్భుతముగా ఆశీర్వదించ బడిందని తెలియజేస్తున్నాయి. అంతేకాక, ఈ వాక్య భాగములో జ్ఞాపకము చేయబడని కొన్ని

ఆత్మీయ లాభదాయకమైనవి దీవెనలను కూడా కలిగియున్నారు.

*గొప్ప సువార్తికులు.* అక్కడ పని చేస్తున్న గొప్ప సువార్తికులను బట్టి అక్కడున్న సంఘము బహుగా ఆశీర్వదించబడింది. ఈ సంఘము అపొస్తలుడైన పౌలు ద్వారా స్థాపించబడింది (అపొస్తలుల కార్యములు 18). పౌలు వారిని "నా ప్రియమైన పిల్లలని" మరియు తనను తాను "సువార్త ద్వారా వారికి తండ్రిగా సంబోధించాడు" (1 కొరింథీయులకు 4:14, 15). తరువాత, ప్రవీణుడైన అపొల్లో కొరింథీలో ఉన్న సంఘముతో కలిసి పని చేశాడు (అపొస్తలుల కార్యములు 18:24).

*ఇతర సంపదలు.* పౌలు ప్రస్తావించిన కొన్ని అదనపు సంపదను కూడా కలిగియుంది. ఉదాహరణకు, కొరింథీ సంఘము పెద్దదైయుండవచ్చు (అపొస్తలుల కార్యములు 18:8). అది ఎంత పెద్ద సంఘమంటే, చివరికి అక్కడున్న యూదులు కూడ వీరిని బట్టి భయపడిరి (అపొస్తలుల కార్యములు 18:12-17). అలాగే కొరింథీ సంఘము ఆ ఊరిలోని కొంత మంది పెద్దవారిని అనగా నాయకులను కూడా సభ్యులుగా కలిగియుంది - వారిలో "పట్టణపు ఖజానాదారుడగు ఎరస్తు" (రోమీయులకు 16:23) మరియు సంఘమంతయు కూడుకొనుటకు ఆతిథ్యమివ్వగల పెద్ద ఇల్లును కలిగియున్న గాయియు, ఆ సంఘములో సభ్యులుగా ఉండిరి (రోమీయులకు 16:23; 1 కొరింథీయులకు 1:14తో పోల్చుము). అలాగే పౌలుచే మారుమనస్సు పొందిన క్రిస్పు అను సమాజమందిరపు అధికారియు ఆ సంఘములో ఉన్నాడు (అపొస్తలుల కార్యములు 18:8). "మీలో లోక రీతిగా జ్ఞానులైనను, ఘనులైనను, గొప్ప వంశమువారైనను అనేకులు పిలువబడలేదుగాని" అని పౌలు చెప్పినప్పుడు (1 కొరింథీయులకు 1:26) వారిలో *కొందరు* జ్ఞానులని, గొప్పవారని మరియు ఘనులని అర్థమవుతుంది.

ఎందుకు పౌలు ఆ సంఘము యొక్క సువార్తికులను, వారి సంఖ్యను, ప్రముఖులైన సభ్యులను పేర్కొనలేదు? ఏ సందేహములేదు, కొరింథీలోని సభ్యులు వారి సభ్యత్వమును గురించి, మరియు వారి సువార్తికులను గురించిన శ్రేష్ఠత్వ విషయమై దృఢ విశ్వాసం కలిగియున్నారు గనుక అని చెప్పవచ్చు. వారు ఎవరు మంచి సువార్తికుడు అనేదాని విషయంలో విడిపోవడం (1:12, 13) మరియు అహంకారులగుటకు చూచిరి (4:6, 18; చూడుము 13:4). కాబట్టి పౌలు కొరింథీ సంఘములో సువార్తికుల పాత్రను చిన్నదిగా చేసి (3:6), అక్కడున్న అనేకమంది క్రైస్తవులు గొప్పవారు, ఘనులు కాదని ఒత్తి చెప్పాడు, ఆయన తన పత్రిక చదువుచున్న కొరింథీయులు వారి యొక్క సంఖ్యపై కానీ లేదా పలుకుబడిగల సభ్యులపైగాని లేదా వారి సువార్తికులపై కాని ఆధారపడక, క్రీస్తు పైనను మరియు ఆయనవారి జీవితములలోనికి తెచ్చిన ఆశీర్వాదములపైననూ ఆధారపడవలెనని కోరుకొన్నాడు.

అయితే ఇప్పుడు సంఘము సంగతేంటి? ఇప్పటి సంఘము యొక్క సంపద ఏమిటి? అనేక విధానాలలో, నేడున్న సంఘం అన్ని విషయములో కొరింథీలో ఉన్న ఆనాటి సంఘమువలే ఆశీర్వదించబడింది. వారివలే మనమును పిలువబడినాము ... మనమును పరిశుద్ధపరచబడినాము ... మనము దేవుని సంఘముగా ఏర్పరచబడినాము. పరిశుద్ధాత్మచే అపొస్తలులకు బయలుపరచబడిన దేవుని వాక్యమును మనమును విని అంగీకరించాము. మనము కూడ అనేక వరములను పొందాము - అద్భుతవరములు కాదుకానీ - దేవుని యొద్దనుండి వరములను పొందియున్నాము. మన స్థానిక సంఘములో సమస్యలను

పరిష్కరించుట ప్రారంభించేముందు, మనము మన యొక్క ఆశీర్వాదములు, మరియు ప్రయోజనములను తీసుకొనవలెను. ఈ సంపదలన్నియు మనము ఒక మేలైన సంఘముగా అభివృద్ధి పొందుటకు కావలసిన పునాదిని మనకు అందించును.

ఏదిఏమైనప్పటికి, కొరింథీయులవలే, మన యొక్క సంపదలు, మన సభ్యులు, మన కానుకలు, మన సువార్తికులు, లేదా మన సంఘపెద్దలు కాదు కానీ క్రీస్తునుండి మనం పొందిన అనేక ఆత్మీయ ఆశీర్వాదములని మాత్రమే మనము తప్పక గుర్తుంచుకొనవలెను. వీటిపై మాత్రమే మనము ఆధారపడాలి కాని, ప్రపంచిక జ్ఞానము, వాక్చాతుర్యం, సభ్యుల సంఖ్య లేదా దానియొక్క ప్రభావముపై ఆధారపడకూడదు.

**బాధ్యతలను గుర్తించుట**

కొరింథీలో ఉన్న సంఘము అనేక సంపదలతో దీవించబడినట్లే, వారు అనేక బాధ్యతలను కూడ కలిగియున్నారు. పౌలు తన లేఖనాల్లో తక్కిన భాగమంతయు కొరింథీ సంఘములో ఉన్న సమస్యలను చర్చించుతూ, వాటికి పరిష్కారములను తెలుపుతూ గడిపాడు. ఆయన తన తలను దాచుకొని ఏమి జరగనట్లే నటించలేదు. సంఘము యొక్క సమ్యలను గుర్తించాలి మరియు వాటిపట్ల స్పందించాలని పౌలు విశ్వసించాడు. అటువలే, నేడు ఒక సంఘము ఫలించడానికి, దాని యొక్క సభ్యులు తప్పక దాని యొక్క బాధ్యతలను గుర్తించుటకును, మరియు సంఘము యొక్క సమస్యలు పరిష్కరించబడుటకు మరియు వాటిని గూర్చి ఏదైనా చేయుటకు సంసిద్ధత వ్యక్తపరచవలెను.

పౌలు, వారు తప్పక అంగీకరిస్తూ ఒకరితో ఒకరు "కక్షలు" కల్గియుండకూడదు అని చెప్పుచూ ప్రారంభించెను (*schisma* ; 10 వచనం). తరువాత ఆయన "నా సహోదరులారా ... మీలో కలహములు కలవని [*eris*]... మీలో ఒకడు నేను పౌలు వాడను, ఒకడు – నేను అపొల్లోవాడను, మరియొకడు నేను కేఫావాడను ... నేను క్రీస్తువాడనని చెప్పుకొనుచున్నారు అని చెప్పాడు" (11, 12 వచనాలు).[2] బహుశ, పౌలు సంఘములోని కక్షలను గూర్చి ప్రారంభించియుండవచ్చు, ఎందుకనగా, సంఘము వ్యక్తపరుచుచున్న ఇతర సమస్యలతో అది సంబంధము కలిగియున్నది. ఉదాహరణకు, సహోదరులు ఒకరిపై ఒకరు న్యాయ స్థానములో దావా వేయుచున్నారు. అది సహోదరుల మధ్య సామరస్యం లేమిని ప్రతిబింబింపచేస్తుంది. విగ్రహాలకు అర్పించినదానిని తింటున్నారని లేదా, ప్రభురాత్రి భోజనమును గూర్చి కలహములు లేదా అద్భుత వరములను ఉపయోగించుట విషయములో ఎదిరించి కొందరు అభ్యంతరపరచినప్పుడు వారి యొక్క ప్రాథమిక సమస్య అభ్యంతరాలు మరియు అనైక్యత అని విశదపరుస్తుంది.

## విరుగుడు

పౌలు సమస్యను గుర్తించుట మాత్రమే చేయలేదు, వారిమధ్యగల విభేదాలకు అనైక్యతకు ఆయన వారికి ఒక పరిష్కారమును కూడా సూచించెను. అయితే ఆయన సూచించిన విరుగుడు అనేక సూత్రాలను కలిగియుంది.

1. *సమాధానముగా ఉండుటకు, ఐక్యత అనే ఆలోచనను నెరవేర్చుటకు కష్టపడుడి.* పౌలు ఈ మాటలలో తన యొక్క ఆలోచనను వ్యక్తపరచెను: "సహోదరులారా, మీరందరు

ఏకభావముతో మాటలాడవలెననియు, మీలో కక్షలు లేక, యేక మనస్సుతోను ఏక తాత్పర్యముతోను, మీరు సన్నద్ధులై యుండవలెననియు, మన ప్రభువైన యేసుక్రీస్తు పేరట మిమ్మును వేడుకొనుచున్నాను" (10 వచనం). పౌలు వేరువేరు సూత్రాలను ఏర్పాటుచేయుట లేదు కానీ మూడు విధానాలలో కూడా ఒక ఆలోచనను వ్యక్తపరుస్తున్నాడు. కొరింథీయులు ఏ విషయములోను విభేదించి విడిపోకూడదని పౌలు కోరుకుంటున్నాడు. సంఘములో విభేదము ఉండును అనేది మరియు అభిప్రాయాలను వ్యక్తపరచే క్రమములో అనేక విషయాలను విభిన్నముగా చూసే స్వేచ్ఛ ఉండును అనేది వాస్తవమైనప్పటికి, సంఘము ఖచ్చితముగా ఏకమైయుండాలనేది పౌలు యొక్క హెచ్చరిక. మనమధ్య విభేదాలు ఏమైనప్పటికి అవి తప్పక బహిరంగ తగవులను లేదా విభజనను కలిగించరాదు. చాలా స్పష్టముగా చూసినట్లేయితే, ఇక్కడ వ్యక్తపరచబడిన ఐక్యత అనే ఆశయం దాదాపు సంఘములోని అన్ని విధాల విభజనలను పాపపూరితముగా చేయును.

2. *ఒక్కటిగా ఉండుటకు మనుష్యులను కాక క్రీస్తునే వెంబడించుడి.* 11 మరియు 12వ వచనాలలో పౌలు సమస్యను పరిశీలించాడు. సంఘస్తుల మధ్య "కలహములు" చోటు చేసుకొనుచున్నాయి. కొందరు పౌలు యొక్క అనుచరులని, కొందరు అపొల్లో వారమని; కొందరు కేఫా లేదా పేతురు వారమని; కొందరు క్రీస్తు వారమని అంటున్నారు.[3] ఇక్కడ "క్రీస్తు" అనేది వేరొక వర్గమువారుగా కనిపించవచ్చు. మరికొందరు క్రీస్తు మిగిలిన సువార్తికులకంటే మేలైన వాడని, బహుశ వారు పౌలు లేదా పేతురు లేదా అపొల్లోకు బదులుగా ఆయనను ఎంచుకొన్నారు[4] అనే చెడ్డ స్థితి కలిగియున్నారని చెప్పవచ్చు: వారు క్రీస్తును కాక సువార్తికులను అనుసరిస్తున్నారు. ఎవరు గొప్ప సువార్తికులని వాదిస్తూ, వారికి బాగా యిష్టమైన వారితో ఒకే కూటముగా చేరుతారు.

బహుశ, గ్రీకు సమాజములో మనసు కరిగేటట్టుగా మాట్లాడే కళ బహుశ ఆదరించబడింది అనే వాస్తవాన్నిబట్టి సమస్య మరింత దారుణమైయుండవచ్చు. కొరింథీలోని గ్రీకులు మాట్లాడువారి సాహసం గురించి విమర్శాత్మకంగా ఉంటూ మరెక్కడో ఉన్న వారికంటే వాక్చాతుర్యంగలవారి యెడల ముఖస్తుతి చేయుటకు అలవాటు పడ్డారు.

ఈ ప్రవృత్తికి పౌలు ఇచ్చిన పరిష్కారము పౌలు యొక్క పత్రికలో తరువాతి మూడు అధ్యాయాలను ఆక్రమించును. ఈ వచన భాగాలలో భావార్థముగా వాడబడిన ప్రాముఖ్యమైన సందేశము: క్రైస్తవులు మనుష్యులను అనుసరించే వారుకాక, క్రీస్తును అనుసరించువారు కావాలి.

3. *ఐక్యతను సాధించాలంటే, క్రైస్తవులు క్రీస్తును అంటిపెట్టుకొని ఉండాలని గుర్తుంచుకోండి.* ఈ విషయాన్ని 13వ వచనంలోని అలంకారిక ప్రశ్నలు తెలుపుతున్నాయి. "క్రీస్తు విభజించబడియున్నాడా?" దీనికి స్పష్టమైన సమాధానము "కాదు" అనేది. కాబట్టి, కొరింథీ సంఘము, క్రీస్తు యొక్క శరీరమైయుండి, విభజించబడియుండకూడదు. "పౌలు నీ కొరకు సిలువవేయబడెనా? మరలా సమాధానము "కాదు" అనేదే. పౌలు లేదా, అపొల్లో, లేదా కేఫా ఎవరు కూడా మన కొరకు సిలువ వేయబడలేదు. మనము మనకొరకు సిలువ వేయబడిన వానిని అనుసరించవలెను – క్రీస్తును. "మీరు పౌలు నామమున బాప్తిస్మము పొందితిరా?" మరలా దీనికి సరియైన సమాధానము "కాదు" అనేది. ఎవరి నామమున మనం బాప్తిస్మము పొంతిదిమో వారియెడల స్వామి భక్తిని కలిగియుండాలి: మన ప్రభువైన

యేసు క్రీస్తునందలి.

4. *"ఐక్యతను కలిగియుండుటకు, "మాట్లాడుటలో జ్ఞానము తెలివి యుండునట్లు శ్రద్ధ చూపుట కాదు" కానీ క్రీస్తు సిలువను ప్రకటించవలెను.* 17వ వచనము విభేదాలనుగూర్చి మరియు ఆ సమస్యకు ప్రాథమిక పరిష్కారమును గూర్చి ఈ వచనముల మధ్య అందించుచున్నది: రక్షణయనేది మనుష్యుని యొక్క జ్ఞానము లేదా వాక్చాతుర్యం యొక్క ప్రతిఫలము కాదుకానీ, క్రీస్తు యొక్క సిలువ ఫలితము (18 వచనం). ఒక సంఘము యొక్క ప్రాథమిక బాధ్యత "క్రీస్తును, మరియు ఆయన సిలువవేయబడుటను" (2:2) ప్రకటించుట యేనని సంఘము తప్పక గుర్తించుకొన కలిగినట్లైతే వారి మధ్య తగవులు పోట్లాటలు అంతమగును మరియు ఐక్యత నిత్యము నిలుచును.

కొరింథీ సంఘములో ఉన్నట్లే, కొన్ని సంఘాలలో విభేదాలు, ఐక్యత లేకపోవుటయనేది సమస్యయై యుండవచ్చు. అలాగు లేకుంటే అది ఆశ్చర్యముగా ఉండును. దాదాపు ప్రతి సంఘము కూడా కాలానుగుణముగా కలహాలను బట్టి బాధించబడుచుండవచ్చు. ఎప్పుడైతే అలాంటి సమస్య తలెత్తుతుందో పౌలు యొక్క సలహాలు మనకు ఉపయోగపడును: (1) ఐక్యత అనే గురి వైపు దృష్టినుంచి, మెలకువగా ఉండు. (2) మనుష్యుని కాక, క్రీస్తుని అనుసరించు. (3) సంఘము ప్రాథమికంగా క్రీస్తుతో అనుబంధం కలిగియుండాలని గుర్తుంచుకోవాలి. (4) వాక్చాతుర్యమును ఆధారము చేసుకొనక, క్రీస్తు సిలువను ప్రకటించు.

## ముగింపు

మనము కొరింథీలో ఉన్న సంఘము యొక్క ఆశీర్వాదములు గూర్చి మరియు దాని యొక్క అనైక్యతయను సమస్యను గూర్చి మాట్లాడాము. నేడు మనము సభ్యులుగా ఉన్న సంఘము యొక్క పరిస్థితేంటి? ఏ సంఘముతో కలిసి ఆరాధిస్తున్నానో, మరియు పనిచేస్తున్నానో తెలియకపోయినప్పటికి దానిని గూర్చి మూడు ఖచ్చితమైన సత్యాలు నాకు తెలుసు: (1) వాస్తవానికి, అది ప్రభువు యొక్క సంఘమైయున్నందున బహుగా ఆశీర్వదించబడినది. (2) ఇది మానవ మాత్రుల చేత నిండియుండినది మరియు ఏర్పడినది కాబట్టి సందేహములేకుండా – అది సమస్యలను కలిగియుండును. (3) సజీవులుగా లేక మృతులైన ఎవరికిని భక్తిని కనపరచక స్థానిక సంఘములోని సభ్యులు క్రీస్తు యెడల మాత్రమే భక్తిని కనపరచినయెడల సమస్యలు పరిష్కారమగును. సంఘము యొక్క విజయమును స్థిరపరచుకొనుటకు మిగిలిన మెట్లు అవశ్యమైననూ, మనము గనుక మొదట క్రీస్తు పైననూ, మరియు సిలువ సందేశము పైననూ దృష్టి కేంద్రీకరించక పోయినట్లైతే అవి నిష్ప్రయోజనం.

---

సూచనలు

[1]1 కొరింథీయులకు 1:2 అనేక గొప్ప వేదాంత విషయాలను అందించుచున్నది: పరిశుద్ధపరచుట, పిలుపు (1:9 కూడ చూడుము), సహవాసము, మరియు ఆరాధన ("ప్రభువు నామమున పిలువబడుట" యిమిడియుంది). [2]ఎందుకు కొందరు పౌలును కొందరు అపొల్లోకును ప్రాముఖ్యముగా విధేయతను చూపుతున్నారు అనగా బహుశ ఇద్దరు అక్కడ అనగా కొరింథీలో బోధించియుండవచ్చు. ఎందుకు యితరులు పేతురుకు ప్రత్యేకతను చూపుతారు అనునది అంత స్పష్టముగా లేదు. బహుశ పేతురు కూడ అక్కడ బోధించియుండవచ్చు. ఏదిఏమైనప్పటికి, పేతురును వ్యక్తిగతముగా – బహుశ యెరూషలేములో ఆయన ఎరిగినవారు – కొరింథీ వెళ్ళిన తరువాత కూడ యుదులకు గొప్ప అపొస్తలుడైన ఈయనతో సంబంధాన్ని కలిగియున్నట్లుగా భావన

కలిగియుండవచ్చు. పౌలు ఈ సమస్యను తరువాత 3వ అధ్యాయంలో చర్చించాడు. [3]సహోదరుల మధ్య "కలహాలు" "కక్షలు" ఉన్నప్పటికి, 1:12లో ఉన్న కలహాలు లేదా విభేదాలు అనేవి యూదుల మధ్యగల వివిధ జాతులు లేదా నేడున్న క్రైస్తవ్యములోని మత శాఖలకు సరిసమానమైనవి కావు. ఈ వేరువేరు వర్గాలు, విభిన్న బోధలు, లేదా వేరువేరు ఆరాధన కార్యక్రమాలు కలిగియున్నట్లు ఎటువంటి సూచనలు లేవు. [4]"నేను క్రీస్తువాడను" అనేదానికి ప్రాముఖ్యతను వ్యాఖ్యానకర్తలు విభేదించారు. "నేను క్రీస్తువాడను" అనుట తప్పుకాదని కొందరు అనుకొన్నారు అలాగే వారు మిలిగిన వర్గాలవారికి విరుద్ధమైనవారు అనే నమ్మకమును కలిగియున్నారు. (Richard E. Oster, Jr., *1 Corinthians,* The College Press NIV Commentary [Joplin, Mo.: College Press Publihsing Co., 1995], 53; James Burton Coffman, Commentary on *1 and 2 Corinthians* [Austin, Tex.: Firm Foundation Publishing House, 1977], 14-15.) "క్రీస్తు వర్గము" అని చెప్పుట కూడ తప్పని కొందరు నమ్ముతున్నారు. Marion L. Soards అనువారు, "ఒకడు నేను క్రీస్తువాడను" అని చెప్పుకొనుటను పౌలు అంగీకరించవచ్చునేమో కానీ ఇక్కడ ఆయన కొరింథీయులో ఒకడు క్రీస్తువాడనని చెప్పుట వారి విషయం మెచ్చుకోదగినది కాకపోవచ్చు" (Marion L. Soards, *1 Corinthians,* New International Bible Commentary [Peabody, Mass.: Hendrikson Publishers, 1999], 33). క్రైస్తవులందరు "నేను క్రీస్తువాడనని" చెప్పుకోవాలి; కానీ కొరింథీలో ఉన్నవారు ఈ మాటను, క్రీస్తును అక్కడ జ్ఞాపకము చేయబడిన వారికి సమానముగా చేయుటకు – లేదా ఆయన గొప్పవాడని, మంచివాడని, తెలివైనవాడని, చాలా వాక్చాతుర్యము గలవాడు అని అన్నట్లయితే – అది తప్పు.